**పత్రికాప్రకటన** **కాకినాడ, ఆగస్టు 6, 2019.**

సి.యం.ఆర్. బియ్యం 2 లక్షల టన్నులు భారత ఆహార సంస్థకు వెంటనే రైసు మిల్లర్లు అందజేయాలని జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ ఆదేశించారు.

మంగళవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో సంబంధిత శాఖల అధికారులతో బియ్యం సేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఎఫ్.సి.ఐ.కి అవసరమైన గొడౌన్లు ఇవ్వాలని ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే వారంలో రైసు మిల్లర్స్ బ్రాయిలర్ మిల్లు ఇన్ స్పెక్టర్లు, ఎపిఇపిడిసిఎల్, పొల్యూషన్ కంట్రోల్ అధికారులు, పరిశ్రమల శాఖ ఇన్ స్పెక్టర్లు, లేబర్ ఇన్ స్పెక్టర్లు, లీగల్ మెట్రాలజీ, రవాణా శాఖాధికారులతో వర్కుషాపు ఏర్పాటుకు తేదీ ఖరారు చేయాలని, రైసుమిల్లర్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిఎస్ఓను ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లాలో పైలెట్ ప్రోజెక్ట్ గా బియ్యం ప్యాకింగ్, సరఫరా చేయడానికి ప్రారంభిస్తున్న కార్యక్రమంనకు కాకినాడ నుండి బియ్యం ప్యాకెట్స్ పంపించడం జరుగుతుందని, రైస్ మిల్లర్స్ ముందుకు వచ్చి బియ్యం ఇవ్వాలని జేసి కోరారు. లేని పక్షంలో అన్ని రైసు మిల్లుల గొడౌన్లు తనిఖీ చేయడం జరుగుతుందని జాయింట్ కలక్టర్ లక్ష్మీశ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్.డబ్ల్యూ.సి. ఆర్ఎం పట్టాభి, డిఎస్ఓ పి.ప్రసాదరావు, సివిల్ సప్లయిస్ శాఖ డియం జయరాం, ఎఫ్.సి.ఐ. డివిజనల్ మేనేజర్ సువిన్ తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )